క్లుప్తంగా

జిల్లా జట్లకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థినులతో ప్రిన్సిపాల్, పీఈటీ

కారేపల్లి: జిల్లా స్థాయి ఫుట్‌బాల్, కబడ్డీ జట్ల ఎంపికకు ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన పోటీల్లో కారేపల్లిలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల కళాశాల(వైరా–1) విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డి.సావిత్రి తెలిపారు. ఈ సందర్భంగా అండర్–19 కబడ్డీ జట్టులో ఐ.వెన్నెల, ఫుట్‌బాల్ జట్టులో కె.సాత్విక, కె.నందిని చోటు దక్కించుకున్నారని పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్‌తో పాటు పీఈటీ నాగేంద్రమ్మ, పీడీ అనూష, కోచ్ నగేష్ అభినందించారు.

ఏఎస్సైగా పదోన్నతి

మధిర: మధిర టౌన్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ రవీంద్రారెడ్డి ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ మేరకు గురువారం ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు ఆయన ఖమ్మం అడిషనల్ డీసీపీ రామానుజంను కలిశారు. రవీంద్రారెడ్డిని టౌన్, రూరల్ సీఐలు రమేష్, మధు అభినందించారు.

సన్మానం

పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు..



కృష్ణమూర్తిని సత్కరిస్తున్న వైరా పోలీసులు

వైరా: వైరా పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్సైగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన మలిశెట్టి కృష్ణమూర్తిని గురువారం సన్మానించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ పుష్పాల రామారావు, ట్రెయినీ ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సత్కరించారు.

ఉపాధ్యాయుడికి..

ముదిగొండ: ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు అవధానుల మురళికృష్ణ వివిధ సంస్థల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధాయుడు అవార్డు అందుకున్నందుకుగాను పాఠశాలలో హెచ్‌ఎం కంభంపాటి శాంతి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

పాఠశాలకు వాటర్‌కూలర్ వితరణ




కూలర్ అందజేస్తున్న ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం

వేంసూరు/ పెనుబల్లి: వేంసూరు మండల పరిధిలోని చౌడవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు పెనుబల్లి మండలపరిధిలోని పల్లెవాడ ఎస్‌వీడీ ఫిల్లింగ్‌స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం వాటర్ కూలర్‌ను వితరణగా అందజేశారు. ఈ మేరకు ఫిల్లింగ్‌స్టేషన్ ప్రొప్రైటర్, అడ్వకేట్ దివ్య వీణ హెచ్‌ఎం వెంకటేశ్వరరావుకు కూలర్ అందించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు దాతల సాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ధూపదీప నైవేద్యానికి ఆలయం ఎంపిక

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల శంభులింగేశ్వర శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి ధూపదీప నైవేద్యం కింద ఎంపికైంది. ఈ మేరకు ఎండోమెంట్‌బోర్డు జీఓ కాపీని గురువారం విడుదలైంది. ఈ మేరకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సదర్ కమిటీ మండల అధ్యక్షుడిగా రవూఫ్



కల్లూరు: ముస్లిం కమిటీ (సదర్) మండలాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సయ్యద్ రవూఫ్ ఎంపికయ్యారు. గురువారం జరిగిన కమిటీ సమావేశంలో ఆయన్ని ఎంపిక చేశారు. ముస్లిం త్రిసభ్య కమిటీ బాధ్యుతు మహ్మద్ మున్నాఫ్, అమీరుద్దీన్, ఉస్మాన్ ఉన్నారు.

మోటార్లలో కాపర్ వైర్ చోరీ

తల్లాడ: మండలంలోని పలు గ్రామాల్లో పొలాల వద్ద విద్యుత్ మోటార్ల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు కాపర్ వైర్ చోరీ చేస్తున్నారు. దీంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. గాంధీనగర్‌తండాకు చెందిన మూడు లాలు, రేజర్లకు చెందిన కుసుమ నరసింహారావు, తల్లాడకు చెందిన తొండపు మురళి, తొండపు సత్యంకు చెందిన మోటార్లలో కాపర్ వైర్ చోరీకి గురైంది. ఈ విషయమై తల్లాడ ఎస్ఐ ఎస్.వెంకటకృష్ణ మాట్లాడుతూ.. రైతులు ఫిర్యాదు చేస్తే విచారణ జరుపుతామని తెలిపారు.

డాక్టర్లు సరే.. వైద్య సేవలేవి?

సత్తుపల్లిలో అందని ఆయుర్వేద వైద్యం

- ఆయుర్వేద ఆస్పత్రి గది డిప్యూటీ డీఎంహెచ్ఓకు..
- మందుల సరఫరాకూ బ్రేక్



బోర్డుకే పరిమితమైన ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి

సత్తుపల్లి: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి అల్లోపతి మందులతో సైడ్‌ఎఫెక్ట్స్ వస్తాయని పలువురు ఆయుర్వేదిక్, హోమియోపతి మందులను ఆశ్రయిస్తారు. ఈక్రమంలో కొందరు అల్లోపతి వైద్యులు సైతం ఆయుర్వేదిక్, యునాని మందులు వాడాలని సలహా ఇస్తుంటారు. ఫలితంగా అల్లోపతి మందుల స్థానంలో పలువురు ఆయుర్వేద మందులను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆస్పత్రి ఉంది. రోజుకు 15 నుంచి 20 మంది వైద్యం కోసం వస్తున్నా వీరికి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వైద్యం దూరమవుతోంది. ఆయుర్వేద ఆస్పత్రికి ఒక డాక్టర్‌తో పాటు ఫార్మసిస్ట్, స్వీపర్ ఉన్నా బడ్జెట్‌లో నిధులు లేక మందులు వచ్చే పరిస్థితి కానరావడం లేదు.

వైద్యురాలు అటూ.. ఇటు

మూడేళ్ల క్రితం సత్తుపల్లి ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రికి ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్‌గా పీలా స్రవంతిని నియమించారు. ఏడాది తిరగకుండానే ఆమెను వరంగల్ ఆయుర్వేద కాలేజీకి డిప్యూటేషన్‌పై అధ్యాపకురాలిగా పంపించారు. రెండున్నర ఏళ్ల తర్వాత గత నెల 23న తిరిగి సత్తుపల్లి ఆస్పత్రికి డాక్టర్‌ను కేటాయించారు. రెండేళ్ల పాటు ఆయుర్వేద డాక్టర్ లేరని మందుల సరఫరా క్రమంగా తగ్గిస్తూ పూర్తిగా నిలిపివేశారు. దీనికి తోడు ఆస్పత్రిలో కేటాయించిన గదిని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి అప్పగించారు. ఇటీవల మందులు కేటాయించాలని డాక్టర్, ఫార్మసిస్ట్ ఆన్‌లైన్‌లో నివేదిక పంపినట్లు తెలిసింది. ఈ విషయమై ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీలా స్రవంతి స్పందిస్తూ మందులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు.

నూతన ఆస్పత్రి భవనంలో..

వంద పడకల ఆస్పత్రి భవనంలో ఆయుర్వేదిక్, యునానీ ఆస్పత్రులకు గదులు కేటాయించినట్లు తెలిసింది. ఆస్పత్రి భవనం ప్రారంభమయ్యేవరకు ఆయుర్వేద సేవలు ప్రస్తుతానికి అందుబాటులోకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. వైద్యురాలు, సిబ్బంది విధులకు హాజరవుతున్నా.. గదులు లేక వచ్చివెళ్తున్నారు. సత్తుపల్లి పరిసర ప్రాంత ప్రజలకు ఆయుర్వేదిక్ సేవలు అందుబాటులో వచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

యునాని సేవలూ అంతంతే..



యునాని ఆస్పత్రి

ప్రభుత్వాస్పత్రి ఆవరణలోనే యునాని ఆస్పత్రి ఉంది. దీనికి ఒక డాక్టర్, ఫార్మసిస్ట్, యోగా ఇన్‌స్ట్రక్టర్, అటెండర్ ఉన్నారు. రోజుకు 15 నుంచి 20 మంది చికిత్స కోసం వస్తుంటారు. ఇందులో షుగర్, బీపీ, తలనొప్పితో బాధపడే వారే కాక మహిళలు కూడా ఉంటారు. కానీ ఆస్పత్రిలో మందుల కొరత వేధిస్తుండగా.. వైద్యులు, సిబ్బంది ఉన్నా సరైన సేవలు అందడం లేదు. ఈ అంశంపై యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్‌ను వివరణ కోరగా.. రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని, మందుల కోసం ఇండెంట్ పెట్టామని తెలిపారు.

కొన్నిచోట్ల నిల్.. ఇంకొన్నిచోట్ల కొన్నే..

- నామినేషన్ల దాఖలుపై నేతల అనాసక్తి
- అందరి చూపు కోర్టు తీర్పుపైనే



చింతకాని : నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మధిర: జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఉదయం అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ వెంటనే నామినేషన్ల స్వీకరణ మొదలుపెట్టగా.. ఎక్కువ మంది ఆసక్తి చూపలేదు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు ఉండడంతో అంతా అటే దృష్టి సారించారు. అయినప్పటికీ అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసి బందోబస్తు నిర్వహించారు. మధిర మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఈమేరకు కార్యాలయం వద్ద టౌన్ సీఐ రమేష్ ఆధ్వర్యాన బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముదిగొండ: మండలంలో జెడ్పీటీసీ స్థానానికి ఒకటి, ఎంపీటీసీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి తెలిపారు. జెడ్పీటీసీ స్థానానికి ఆధార్‌పార్టీ తరఫున తిరుమలాయపాలెంకు చెందిన మట్టి ప్రసాద్, చిరుమర్రి ఎంపీటీసీ స్థానానికి సీపీఎం తరఫున సామినేని రాంబాబు నామినేషన్ వేశారు. ఆర్‌ఓ మహేష్‌బాబు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, మండలపరిషత్ సూపరింటెండెంట్ బండి భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఎర్రుపాలెం/బోనకల్: ఎర్రుపాలెం మండలంలోని 14 ఎంపీటీసీలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎంపీడీఓ బి.సురేందర్ వెల్లడించారు. ఎస్సై రమేష్ పోలీస్ బందోబస్తు నిర్వహించగా, మండల ప్రత్యేకాధికారి స్వర్ణ విజయ్‌చందర్, తహసీల్దార్ ఎం.ఉషాశారద పాల్గొన్నారు. అలాగే, బోనకల్ మండలంలో మూడు ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానానికి నామినేషన్లు దాఖలు కాలేదు.

చింతకాని: జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి గురువారం అంతంతగానే నామినేషన్లు దాఖలయ్యాయి. చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో రామకృష్ణాపురం ఎంపీటీసీ స్థానానికి కన్నెబోయిన సీతారామయ్య, పోతురాజు శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

నామినేషన్ కేంద్రాల పరిశీలన



ముదిగొండ : అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ నరసింహారావు

ముదిగొండ: జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లు స్వీకరించడానికి మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను జెడ్పీ సీఈఓ దీక్షారైనా, ఖమ్మం ఆర్డీఓ గరిడి నరసింహారావు గురువారం పరిశీలించారు. నామినేషన్లు స్వీకరణ సందర్భంగా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ మహేష్‌బాబు, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, ఎంపీఓ వాల్మీకీ కిషోర్, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ భాస్కర్‌రావులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తా..



మంద కృష్ణ, జవహర్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ తెలిపారు. మండలంలోని తక్కెళ్లపాడులో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకుడు కూరపాటి సుందరరావు కుమారుడు పవన్ వివాహం జరగగా ఏపీ మాజీ మంత్రి కేఎస్.జవహర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మంద కృష్ణ మాట్లాడుతూ శ్రేణులు నిత్యం ప్రజాసమస్యలపై పోరాడాలని సూచించారు. నాయకులు కూరపాటి సునీల్‌కుమార్, కూరపాటి ప్రభాకర్, బొబ్బిళ్లపాటి బాబురావు, మేకల రమేష్, ప్రసాద్, విజయ్ ఉన్నారు.

మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం



మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: బీజేపీ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఒక బీసీని ప్రధానిని చేసిందని బీసీలకు సముచిత స్థానం కల్పించిందని, మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీలను మోసం చేయడానికి 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలను కూడా చేర్చి బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందన్నారు. అసెంబ్లీ సమావేశాలను జరిపి 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తే పార్టీ పూర్తి మద్దతు తెలిపి రిజర్వేషన్ అమలయ్యేలా చేస్తుందన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీ

వైరా: వైరా మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాలను గురువారం సివిల్ సప్లయిస్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో రికార్డుల ఆధారంగా బియ్యం నిల్వలను పరిశీలించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా బియ్యం సరఫరా చేయాలన్నారు. ఆర్‌ఐ కిరణ్‌కుమార్, డీటీలు నరేష్, వీరయ్య, ప్రసన్న ఉన్నారు.

డ్రయ్యింగ్ మిషన్ కొనుగోలు



మిషన్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ నరసింహారావు

మధిర: రైతులకు సౌకర్యవంతంగా ఉండేందుకు మధిర మార్కెట్ కమిటీ డ్రయ్యింగ్ మిషన్‌ను(ధాన్యం ఆరుదల చేయు యంత్రం) కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు తెలిపారు. ఈమేరకు గురువారం మిషన్‌ను పరిశీలించారు. పచ్చి ధాన్యాన్ని నేరుగా డ్రయింగ్ మిషన్ ద్వారా కేవలం మూడు గంటల్లో ఆరుదల చేసి కాంటా వేసి విక్రయించవచ్చన్నారు. మార్కెట్ సెక్రటరీ కె.చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరు సత్యనారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు శీలం ప్రతాప రెడ్డి పాల్గొన్నారు.

వరిపొలాల పరిశీలన



పొలాన్ని పరిశీలిస్తున్న ఏఓ బాలాజీ

కొణిజర్ల: మండలంలోని అంజనాపురంలో వరిపొలాలను మండల వ్యవసాయాధికారి డి.బాలాజీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సన్నరకానికి తెగుళ్లను తట్టుకునే స్వభావం లేదని, చిరుజల్లులు పడుతుండటంతో బ్యాక్టీరియా తెగులు సోకి ఆకులు ఎండిపోతాయన్నారు. ఈ సమయంలో యూరియా వేయొద్దని, మడుల్లో నీరు నిల్వ ఉంచొద్దన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

ముదిగొండ: హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందని, బీసీ నాయకుడు తుపాకుల యలగొండస్వామి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వనంవారికిష్టాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవడంతో అన్యాయం జరుగుతుందని, బీసీలంతా ఐక్యంగా పోరాడాలన్నారు.

అన్నదానం



కల్లూరు: మండలకేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి రామ ధ్యాన మందిరంలో గురువారం బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సోదరుడు పొంగులేటి మహేందర్‌రెడ్డి, వాణి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు మధుసూదనశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పొంగులేటి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొప్పురపు బలరామ్, జి.బాలాజి, గార్లపాటి శ్రీనివాసరావు, బొగ్గవరపు మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో గాయాలు

కారేపల్లి: కోతుల గుంపు దాడి చేయటంతో ఓ మహిళకు తీవ్రగాయాలయ్యాయి. కారేపల్లిలోని సంత్ సేవాలాల్ కాలనీకి చెందిన ఓ మహిళ గురువారం సాయంత్రం ఇంట్లో పనులు చేస్తుండగా కోతుల గుంపు ఒక్కసారిగా దాడికి చేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళకు కారేపల్లి ఆస్పత్రిలో చికిత్స చేయించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీలో ఐసీడీఎస్ ఉద్యోగులు

వేంసూరు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని అన్నారు. గురువారం మండల పరిధిలోని భీరపల్లి సెక్టర్ అడసర్లపాడులో పోషకాహార ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పద్మ, షాలిని, నిర్మల, విజయకుమారి, వెంకటమ్మ, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో గురువారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ప్రశాంత్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. టీబీ జిల్లా కో ఆర్డినేటర్ గంటయ్య, ప్రాజెక్టు అధికారి వెంకట్, కాంతమ్మ, పద్మావతి, వెంకటేశ్వరావు, వేణుగోపాల్, సాయిరెడ్డి, అశోక్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తల్లాడ: మండలంలోని అంజనాపురం ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాయల ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథపురం, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, గాంధీనగర్ తండా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

అల్పాహారం పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని బస్టాండ్ సెంటర్, కాకర్లపల్లి రోడ్లలోని అడ్డా కూలీలు, వృద్ధులు, నిరుపేదలకు, ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. క్లబ్ నిర్వాహకులు గంధ్ర సోమిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గంధ్ర జయ, క్లబ్ బాధ్యులు రమేష్, జి.రవి, దారా కృష్ణారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



పత్తి పంటను పరిశీలిస్తున్న నరేష్ కుమార్

కారేపల్లి: దళారుల మాటలు నమ్మి మోసపోకుండా, మండల పరిధిలోని రైతులు మండలకేంద్రంలోని శ్రీలక్ష్మిప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయించాలని ఇల్లెందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ కోరారు. గురువారం మండలపరిధిలోనే కారేపల్లి క్రాస్ రోడ్డులో పలువురు రైతుల పత్తి పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా క్వింటాకు రూ.8,110 ధర ప్రకటించిందని, తేమశాతం లేకుండా పత్తిని కేంద్రానికి తీసుకొస్తే రైతు ఖాతాలోనే నగదు నేరుగా జమవుతుందన్నారు. సూపర్‌వైజర్ ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది రంజిత్, మధు, రవి ఉన్నారు.

సీపీఎం, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం



సమావేశంలో పాల్గొన్న సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు

మధిర: స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం పార్టీలు కలసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. బీఆర్ఎస్ మధిర కార్యాలయంలో గురువారం ఇరుపార్టీల నేతలు స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించుకుని ఒక అభిప్రాయానికి వచ్చారు. మండలంలో 12 ఎంపీటీసీ స్థానాల్లో సీపీఎం మల్లారం, ఖమ్మంపాడులో పోటీ చేయనుండగా, మిగిలిన 10 స్థానాల్లో బీఆర్ఎస్ పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. మండల పరిషత్ కో ఆప్షన్ పదవిని సీపీఎంకు ఇచ్చేందుకు పార్టీల నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సమావేశంలో నాయకులు పాపినేని రామనరసయ్య, శీలం నరసింహారావు, మందా సైదులు, పడకంటి మురళి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, చావా వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించండి



సత్తుపల్లిరూరల్: సమావేశంలో పాల్గొన్న దయానంద్, నాయకులు

సత్తుపల్లిటౌన్: అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు దీవించాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ కోరారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మాజీ కౌన్సిలర్ ఎస్‌కే.నాగుల్‌మీరా, నాయకులు కంటే అప్పారావు, దొడ్డాకుల గోపాలరావు, పింగళి సామేలు, ఎండి.గఫార్‌ఖాన్, దామెర రమేష్, చిల్లగుండ్ల వెంకటేశ్వరరావు, నాగభూషణం, రాంబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ప్రకటన

సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ సత్తుపల్లి జెడ్పీటీసీ అభ్యర్థిగా కీసర కృష్ణనాగ పోటీ చేస్తారని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ప్రకటించారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లిలో గురువారం జరిగిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 50 ఆదివాసీ కుటుంబాల సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ జెడ్పీటీసీ అభ్యర్థిగా కీసర కృష్ణనాగ, రుద్రాక్షపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా కోర్సా వసంతరావు, సర్పంచ్‌గా పాయం నాగేంద్రబాబు పోటీ చేస్తారన్నారు. ఏళ్లుగా వెనుకబడిన తోగ్గుడెం, రంగాపురం, సత్యంపేట, బాసారం, కొమ్ముగూడెం, రుద్రాక్షపల్లి గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, మూడేళ్లలో మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రుద్రాక్షపల్లి ప్రజలను కోరారు. మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మండలాధ్యక్షుడు శివవేణు, నాయకులు ఉన్నారు.

జెడ్పీటీసీ అభ్యర్థుల ఖరారు

చింతకాని: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావటంతో ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ అభ్యర్థులను కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు గురువారం ఖరారు చేశారు. కాంగ్రెస్ నుంచి లచ్చగూడెం గ్రామానికి చెందిన ఆత్మ కమిటీ డైరెక్టర్, కిసాన్ సెల్ మండల మాజీ అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, సీపీఐ నుంచి మాజీ సర్పంచ్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావును ఆయా పార్టీ నాయకులు ఖరారు చేశారు.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధం



తల్లాడ: మాట్లాడుతున్న మాదినేని రమేష్

తల్లాడ: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా పోటీకి సిద్ధంగా ఉన్నట్టు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. మండలకేంద్రంలోని దొడ్డా కృష్ణయ్య భవనంలో గురువారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మినహా వామపక్ష, లౌకిక, రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, నాగేశ్వరరావు, సైదులు, నన్నేసాహెబ్, రామారావు, జీవరత్నం, కట్టా దర్గయ్య, వెంకటయ్య, పులి వెంకటనరసయ్య, భిక్షం పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేస్తుందని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, షేక్ లాలా, కన్నెబోయిన శ్రీనివాసరావు, మేడగాని తిరుపతిరావు, గొర్రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు, వెంకటనారాయణ, నక్కా పుల్లారావు, షేక్ నాగుల్‌మీరా తదితరులున్నారు.